# పోగొట్టుకొన్నదేదీ తిరిగిరాదు

ఎండిన చెట్టు నీడన

రాలిన శిథిల పత్రాలు

నగ్న పాదాలతో

చప్పుడు చేస్తూ

నడుస్తూ వెళ్ళకు

అవి నీ ప్రతిబింబాలు

ఏరుకొని

భద్రంగా గుండెమీది

జేబులో దాచుకో

నడక సాగించు

నిన్ను నీవు పోగొట్టుకోకు

పోగొట్టుకొన్నదేదీ తిరిగిరాదు

02.09.91